

వ్యక్తులు విరాళాలు సేకరిస్తున్నారు. అలాగే వారంతా కలిసి పిసినారి సీనయ్య ఇంటికి వచ్చారు.

వారిలో ఒకతను "మేమంతా ఈ వీధిలో హాస్పిటల్ కట్టించాలనుకుంటున్నాం. మీరు కూడా మీ హోదాకు తగ్గకుండా విరాళం ఇవ్వాలని కోరుతున్నాం." వినయంగా అన్నాడు.

చేసే ప్రతి పనిలోను లాభం గురించి ఆలోచించే సీనయ్య "విరాళం ఇవ్వడానికి నాకేమీ అభ్యంతరం లేదు. కాని కొన్ని షరతులు" అన్నాడు.

"ఏమిటవి" ఒకేసారి అన్నారంతా.

"నాకెప్పుడన్నా అనారోగ్యంగా వుంటే వెంటనే ఇపుడు కట్టించే హాస్పిటల్‌లో జాయిన్ చేసుకోవాలి. ఉచితంగా వైద్యం చేయించాలి. స్పెషల్ రూంను ఇవ్వాలి. స్పెషల్ నర్సును ఇవ్వాలి" అన్నాడు సీనయ్య.

అలాగేనంటూ ఒప్పుకున్నారు వాళ్ళంతా.

తృప్తిగా వారికి తగినంత విరాళం ఇచ్చి పంపిస్తూ అడిగాడు సీనయ్య. "ఇంతకీ హాస్పిటల్ పేరేమిటి" అంటూ.

"సమతా మెటర్నిటీ హాస్పటల్" అంటూ వెళ్ళిపోయారు వాళ్ళు.

సీనయ్య నోరు వెళ్ళబెట్టి అలాగే చూస్తుండి పోయారు.

— పెరుమాండ్ల శ్రీదేవి, హన్మకొండ

### ఏం ప్రసారం చేయాలి

[illegible]

# పాపం! సుబ్బారావ్

భీశెట్టి శ్రీనివాసరావు




సుబ్బారావు మహాపిసినారి. అని అక్కడున్న వారందరికి తెలుసు. ఆఫీసులో అయితే అతనికి గౌరవమిచ్చేవారేలేరు. ఆఖరికి క్లర్క్‌తో సహా.

అతను సినిమాలు ఎక్కువగా చూడడు డబ్బులు అయిపోతాయని. సరికదా! ఉన్న ఒక్కగానొక్క కొడుక్కి సినిమా కెళ్ళమని చేతిలో అయిదు రూపాయలు పెట్టడం ఎరగడు.

అలాంటిది ఒకరోజు......

రమేష్ "డాడీ! నా అభిమాన హీరో పిక్చర్ ఈనాడే రిలీజ్ అయింది. నువ్వు అయిదు రూపాయలిస్తే సినిమా చూస్తాను" ఆనందంగా అడిగాడు సుబ్బారావుని.

సాధారణంగా అయితే డబ్బులు ఇచ్చేవాడు కాదు గాని ఈసారి అతనికి ఒక ఆలోచన రాగానే కొడుకు చేతిలో అయిదు రూపాయలు పెట్టి.

అది రమేష్‌కి చెప్పి అలాచేస్తే నీ సరదా తీరుతుంది. మనకు మన డబ్బులు మిగులుతాయి అని చెప్పి పంపించాడు.

ఇంతకీ అతను చెప్పిందేంటంటే...

రమేష్‌ని అయిదురూపాయలతో ఒక టిక్కెట్టు తీసి, దాన్ని బ్లాక్‌లో సదికి అమ్మి మళ్ళీ రెండోసారి ఇంకో టిక్కెట్టు తీసి దాంతో సినిమా చూసి తనిచ్చిన అయిదు రూపాయలు జాగ్రత్తగా ఇంటికి తీసుకు రమ్మని... ఇదీ అతని ఆలోచన.

రమేష్ ముందు ఒక టికెట్టు ఎలాగోలాగా తీసి బ్లాక్‌లో సదికి అమ్మాడు. రెండో టిక్కెట్టు అంత రష్‌లోను అతనికి తీయడం సాధ్యం కాలేదు సరికదా! క్షేమంగా బయటికి రాలేకపోయాడు.

★ ★ ★ ★ ★ ★

రమేష్‌ని ఒక ప్రైవేట్ నర్సింగ్‌హోంలో చేర్పించారు. అతనికి బాగా దెబ్బలు తగిలాయి. ఈ విషయం సుబ్బారావుకి తెలియపర్చారు.

"మీ అబ్బాయి రష్‌గా వున్న బుకింగ్‌లోకి దూరి టిక్కెట్లు కోసం పెనుగులాడుతుండగా దెబ్బలు తగిలాయని" ఎవరో చెప్పిన సారాంశం అది. వున్నట్టుండి సుబ్బారావు దబ్బున నేలమీద పడి పోయాడు.

కొడుకుని హాస్పటల్‌లో చేర్పించినందుకు కాదు. అతనికి అయ్యే ఫీజు ఎంత చెల్లించాలోనని.